దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS CP PLUS enhancing vision Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 187 | ది. 28-9-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 187 | Date : 28-9-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |

# హామీలిచ్చాం...అమలు చేశాం

## సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

- టీంగా పని చేద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సంక్షేమం-అభివృద్ధి
- అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలో
- ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఒక్కొక్కరికీ రూ.15 వేలు



**అమరావతి,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** "డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది కాబట్టే 15 నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను చేయగలిగాం. ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది. ఇదో టీం.. ఈ టీంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... విఘాతం కలిగించేలా వ్యవహరించినా.. రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుంది. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అడ్డంకి కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై చర్చ జరిగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించనున్నట్టు సభలో సీఎం ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పని చేయాలని ప్రజా ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. కలిసి ఉన్నాం కాబట్టే... ఇవన్నీ చేయగలుగుతున్నాం. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద సొంత వాహనం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేల చొప్పున అందిస్తాం. ఈ పథకానికి అర్హులుగా 2,90,234 మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్దిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే... వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్దిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింప చేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆలోచించి పేదల సేవలో పేరు పెట్టాం..** "ప్రతినెలా ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఎంతో ఆలోచించి పేదల సేవలో అని పేరు పెట్టాం. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతృప్తినిస్తోంది. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సచివాలయాల ఉద్యోగులు పోటీ పడి తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నారు. నెలకు రూ.2745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్దిదారుల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నాం. ఏడాదికి రూ.32,143 కోట్లు పెన్షన్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7295 కోట్లు పెన్షన్లు కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం ఏపీ ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి." అని సీఎం వివరించారు.

**స్త్రీ శక్తి పథకం సంతృప్తినిచ్చింది..** "స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీంకు ఏడాదికి రూ.2963 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది స్త్రీ శక్తి పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.స్త్రీ శక్తి పథకం అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది." అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

**తల్లికి వందనం అందని వారుంటే దరఖాస్తు చేసుకోవచ్చు..** "తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశాం. ఈ పథకానికి రూ. 10,090.74 కోట్లను ఖర్చు పెట్టాం. ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేశాం. ఇప్పటికీ తల్లికి వందనం పథకం ఎరికైనా అందకుంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 2,79,720 మందికి రూ.363.64 కోట్లు అందచేస్తున్నాం. మొత్తంగా తల్లికి వందనం లబ్దిదారులు 66,57,508 మంది విద్యార్థులు ఉన్నారు. దీపం-2.0 పథకం అమలు చేశాం. నా తల్లి వంటింట్లో పడే కష్టాలను చూసి... మరే మహిళా ఆ కష్టాలు పడకూడదని ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం పెట్టాం. ఇప్పుడు దీపం-2.0 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు అందచేశాం.. దీని నిమిత్తం రూ.1718 కోట్లను ప్రభుత్వం భరిస్తోంది." అని చంద్రబాబు అన్నారు.

**లక్ష్యం లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ..** "డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను బలోపేతం చేశాం. డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున డబ్బులను పొదుపు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించేస్తున్నారు. డ్వాక్రా మహిళల్లో కేవలం 1 శాతం మాత్రమే ఎన్పీఏలుగా ఉన్నారంటే మహిళా శక్తి ఏంటో అర్థం చేసుకోండి. చాలా పరిశ్రమలు, చాలా మంది అప్పులు తీసుకుని ఎన్పీఏలుగా మారుతున్నారు. కానీ డ్వాక్రా సంఘాలు మాత్రం తీసుకున్న అప్పులను నిఖార్సుగా తిరిగి చెల్లిస్తున్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే 1000 మంది మహిళలను గుర్తించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి." అని సీఎం సూచించారు.

**రైతు కుటుంబం నుంచి వచ్చా...రైతులను ఆదుకుంటున్నా..** "అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు సాయం అందిస్తున్నాం. రైతు కుటుంబం నుంచి వచ్చాను.. రైతును ఆదుకునే బాధ్యతను తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. రైతుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద రూ. 7500 ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తోంది. మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకాన్ని పీఎం కిసాన్ పథకంతో జోడించి ఇస్తున్నాం. ఇప్పటి వరకు మొత్తంగా 46.86 మంది రైతులకు రూ. 3174 కోట్లను అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అందజేశాం.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NANDIGAMA
I.A. No. 490A/2025
In
I.A. No. 696/2017
In
O.S. No. 232/2017
Between :-
Vemula Venkata Subrahmanyam ... Petitioner/Plaintiff
And
Vemula Satyanarayana Murthy & Others ... Respondents/Defendants
To
R-7 : Kolagutla Venkata Reddy, S/o. Venkata Subba Reddy
R-8 : Kolagutla Karthikeya Reddy, S/o. Venkata Reddy
R-9 : Kolagutla Sudheeksha, D/o.Venkata Reddy
R/o. D.No. 76-10/3-46, Church Road, Bhavanipuram, Vijayawada, Krishna (Dt).
పై నెంబరు కేసు ది. 10-10-2025న మీ హాజరు నిమిత్తము వాయిదా అయి వున్నది. సదరు పై తెలిపిన వాయిదా తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పై దావా తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియ చేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
కొణతం చంద్రశేఖరరావు
Ch. Srinivas
న్యాయవాదులు
(విజయవాడ), నందిగామ.
26-9-2025

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NANDIGAMA
I.A. No. 490/2025
In
O.S. No. 232/2017
Between :-
Vemula Venkata Subrahmanyam ... Plaintiff
And
Vemula Satyanarayana Murthy & Others ... Defendants
To
D-7 : Kolagutla Venkata Reddy, S/o. Venkata Subba Reddy
D-8 : Kolagutla Karthikeya Reddy, S/o. Venkata Reddy
D-9 : Kolagutla Sudheeksha, D/o. Venkata Reddy
R/o. D.No. 76-10/3-46, Church Road, Bhavanipuram, Vijayawada, Krishna (Dt).
పై దావా ది. 10-10-2025న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా అయి వున్నది. సదరు పై తెలిపిన వాయిదా తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయముగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పై దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
కొణతం చంద్రశేఖరరావు
Ch. Srinivas
న్యాయవాదులు
(విజయవాడ), నందిగామ.
26-9-2025

# తెలంగాణ రెపరెపలాడాలి, రైజింగ్ కావాలి

- రాష్ట్రాన్ని అజేయంగా నిలుపుదాం
- రాష్ట్రంలో మేధాశక్తి సాటి లేదని ప్రపంచానికి చాటుదాం
- ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున నియామకాలు జరగలేదు
- యువత పోరాటంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- డిప్యూటీముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క



**హైదరాబాద్,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** అనేక సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికిని రాష్ట్రాన్ని అజేయంగా నిలబడటానికి, తెలంగాణ రెపరెపలాడటానికి రైజింగ్ రావడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాదులో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం 40 ఏళ్ల పాటు ఇంత పెద్ద ఎత్తున పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నియామకాలు జరిగిన దాఖలాలు లేవని తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 562 మందికి ఏకకాలంలో నియామక పత్రాలు అందజేయడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం నిరుద్యోగ యువత ఉరికంబాలు ఎక్కార ని, అగ్నికి ఆహుతి అయ్యారని, నాడు యువత చేసిన పోరాటం త్యాగాలను చూసి పార్లమెంట్లో బలం లేకున్నప్పటికిని సోనియాగాంధీ అన్ని పార్టీలను కలుపుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్ద కాలం పాటు ఈ ఉద్యోగాల కోసమైతే నిరుద్యోగులు పోరాటం చేశారో, ఆ ఉద్యోగాల ప్రస్తావన ఆనాటి పాలకులు తీసుకురాలేదని, గ్రూప్ పరీక్షల నిర్వహణ గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. కేవలం అప్పటి ప్రభుత్వ పెద్దలు వారు వారి కుటుంబ సంక్షేమం కోసమే పాకులాడారు తప్ప నిరుద్యోగుల గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం కోసం రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన వారి గురించి ఆలోచించకుండా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వారి కుటుంబం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో అనేకసార్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన గురించి చర్చించారని, ఎంత ఖర్చైనా వెనకాడకుండా కమిషన్ ప్రక్షాళన చేసి రిక్రూట్మెంట్ కోసం తమ ప్రభుత్వం నిధులను మంజురు చేసిందని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష నుంచి మొదలుకొని ని యామకాల పత్రాలు అందజేసే వరకు ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేసిందన్నారు. ఈ గ్రూపు వన్ పరీక్షలలో వ్యవసాయ కూలీ బిడ్డ నుంచి మొదలుకొని, పంచర్లు చేసే కుటుంబానికి చెందిన బిడ్డ ఉన్నత అధికారులు గా నియమించబడటం తమను, తమ క్యాబినెట్ ఎంతో ఆనంద భరితానికి గురి చేస్తుందని, గుండె లోతుల్లో నుంచి ఎంతో ఆనందం కలిగిస్తుందని పేర్కొన్నారు. దీని కోసమే కదా ఆనాటి యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు.రూ. 22,500 కోట్లతో లక్షలాది ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదవారి కలలు నెరవేరుస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ప్రజలను ఆత్మగౌరవంతో నిలబెట్టడమే న నీ అన్నారు. యువత మేధాశక్తిని ఉపయోగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే స్థాయికి యువతనువా రి మేధ శక్తిని తీసుకువెళ్తామన్నారు. రాష్ట్రంలోని వనరులను మానవ వనరు లను సానబెట్టి ప్రపంచానికి అందిస్తామన్నారు. విద్యతోనే ఆయా కుటుంబాలు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి కోట్లాది రూపాయలను విద్యారంగం కోసం ఖర్చు చేస్తుందన్నారు. ఆనాటి పాలకులు అనేక విధాలుగా అవహేళన చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని రాక్షసుల్లాగా అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఓ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు.

# కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయకోణంతో పరిష్కరించేందుకు కృషి చేద్దాం

## -జిల్లా శాసనసభ్యులు, అధికారులతో జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మరియు రాష్ట్ర సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్ మంత్రివర్యుల ఛాంబర్లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారధి , ఎమ్మెల్యే లు తమ సమస్యలు తెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగునీరు, రహదారులు, తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డుపడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని ప్రజలపై మానవీయకోణంతో పరిశీలించాలని సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికారిక కమిటీ దృష్టికి తీసుకువెళ్లి కోరడం జరిగిందన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూముల సరిహద్దులకు సంబందించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అటవీ భూములకు సంబంధించి సరిహద్దుల సమస్య ఉందని, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి సరిహద్దులు నిర్ణయించాలన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు సంబందించి రైతులకు పట్టాలు జారీ చేయాలనీ, వారి భూములలో సాగుచేసుకునేందుకు బోర్ వెల్స్ వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు అనుమతి మంజూరు చేయాలన్నారు. కొల్లేరు, నూజివీడు నియోజకవర్గంలో అటవీ సమస్యలపై తీసుకుంటున్న చర్యలను అటవీ శాఖాధికారులు సంబంధిత ప్రజలప్రతినిధులకు తెలియజేయాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరులోని లంక గ్రామాలలోని ప్రజలు త్రాగునీటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు అద్వాన్న పరిస్థితులలో ఉన్నాయని, కొల్లేరు ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొండికోడు రోడ్డు మరమ్మత్తులకు అనుమతి మంజూరు చేయాలనీ కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని 64 నోటిఫైడ్ డ్రైన్ల మరమ్మత్తులకు త్వరితగతిన మంజూరు చేయాలనీ, డ్రైన్లను ప్రతీ ఏటా దేసిల్టింగ్ చేయించాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు లో ప్రస్తుతం ఉన్న నగరవనంకు ప్రత్యామ్నాయంగా వేరే విశాల ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా అటవీ శాఖ వారిని కోరడం జరిగిందని, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు.

# బీజేపీ- జేడీయూ అవుట్...? లోక్ పాల్ ప్రీ పోల్ సర్వే



**పాట్నా,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఈ ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది. అక్టోబర్ లేదా నవంబర్ లో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన కసరత్తును కొనసాగిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం.బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారంలో ఉన్న జనతాదళ్ (యునైటెడ్)- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఓటర్లపై వరాల జల్లు కురిపిస్తూ వస్తోన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో లోక్‌పోల్ తాజాగా ప్రీ-పోల్ సర్వే నిర్వహించింది. తన అంచనాలను వెల్లడించింది. అధికార ఎన్డీఏ, మహాకూటమి మధ్య హోరాహోరీ పోరు నెలకొంటుందని అంచనా వేసింది. బీజేపీ- జనతాదళ్ (యునైటెడ్) కూటమికి 105-114 స్థానాలు గెలుచుకుంటుందని తెలిపింది. ఆర్జేడీ- కాంగ్రెస్ సారథ్యంలోని మహాకూటమి.. 118-126 స్థానాలు దక్కించుకుంటుందని లోక్ పోల్ సర్వే పేర్కొంది. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 2 నుంచి5 స్థానాలు పొందవచ్చు. ఇది- బీహార్ ఎన్నికల్లో అనూహ్య పోటీకి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. జోన్ల వారీగా చూసుకుంటే- భాగల్‌పూర్: ఎన్డీఏ- 6 నుండి 8, మహా కూటమి: 4 నుండి 5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. దర్భంగా: ఎన్డీఏ 15 నుండి 17, మహా కూటమి 11 నుండి 13 సీట్లు సాధించవచ్చని అంచనా.కోసి: ఎన్డీఏ 6 నుండి 7, మహా కూటమి 5 నుండి 6 సీట్లు గెలుచుకోవచ్చని సర్వే సూచిస్తోంది. మగధ్: ఎన్డీఏ 14 నుండి 16 సీట్లతో ఆధిక్యంలో ఉండగా, మహా కూటమి 10 నుండి 12 సీట్లు పొందవచ్చు. ముంగేర్: ఎన్డీఏ- 10 నుండి 11, మహా కూటమి- 10 నుండి 12 సీట్లు గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి. పాట్నా జోన్‌లో మహా కూటమి 26 నుండి 28 సీట్లతో బలమైన పట్టును నిరూపించుకోగా, ఎన్డీఏ 14 నుండి 16 సీట్లు సాధించవచ్చు. పూర్ణియా జోన్‌లో ఎన్డీఏ, మహాకూటమికి చెరో 10 నుండి 11 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని లోక్ పోల్ సర్వే వెల్లడించింది. సారన్: మహా కూటమి 12 నుండి 13 సీట్లతో ఎన్డీఏ కంటే ముందంజలో ఉంది. తిర్హుట్ జోన్‌లో ఎన్డీఏ- 25 నుండి 27, మహా కూటమి 21 నుండి 22 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. ఈ జోన్‌లో ఇతరులకు ఎలాంటి సీట్లు వచ్చే అవకాశం లేదు. ఈ సర్వే లోక్ పాల్ ద్వారా నిర్వహించబడింది. వలసలు, నిరుద్యోగ సమస్యల కారణంగా యువత, తొలిసారి ఓటు వేస్తున్నవారు మహాకూటమి వైపు మొగ్గు చూపుతున్నారని సర్వే స్పష్టం చేసింది. తేజస్వి యాదవ్ రిజర్వేషన్ల హామీతో ఓబీసీ, ఈబీసీ వర్గాల నుంచి ఓటు బ్యాంక్ కూటమి వైపు మళ్లిందని అంచనా వేసింది. కాంగ్రెస్ పార్టీ సైతం కుల గణన సహాయంతో ఎస్సీ, ఈబీసీలను ఆకట్టుకుంటోంది. నితీష్ కుమార్ పాలనపై వ్యతిరేకత, అవినీతి, క్షీణించిన శాంతిభద్రతల కారణంగా ఎన్డీఏ- బీజేపీ ప్రతిష్ట మసకబారిందని, విశ్వసనీయత దెబ్బతిన్నాయని లోక్ పోల్ సర్వే వెల్లడించింది. బీజేపీ చేతిలో నితీష్ కుమార్ కీలుబొమ్మగా మారడం వల్ల మెజారిటీ ఈబీసీ ఓటుబ్యాంక్ మహాకూటమి వైపు మళ్లిందని పేర్కొంది.

# కడప జైల్లో స్టూడెంట్ నెం1 గోల్డ్ మెడల్ సాధించిన జీవిత ఖైదీ

## -ఇప్పటికే 4 డిగ్రీలు, 3 పీజీలు కంప్లీట్!






**కడప,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** జూనియర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన స్టూడెంట్ నెం.1 సినిమా గుర్తుందా.. ఆ సినిమాలో ఓ హత్య కేసులో జీవిత ఖైదు పడిన ఎన్టీఆర్ జైలులో ఉండే న్యాయ విద్యను అభ్యసిస్తాడు. ఇప్పుడు అలాంటి ఘటనే రియల్ లైఫ్‌లోనూ జరిగింది. ఓ హత్యకేసులో కడప సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తూనే ఓ ఖైదీ నాలుగు డిగ్రీలు, మూడు పీజీలు పూర్తి చేశాడు. పైగా గోల్డ్ మెడల్ కూడా సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లికి చెందిన చంగమ్మ కుమారుడు యుగంధర్‌కు 2011లో ఓ హత్య కేసులో జైలుశిక్ష పడింది. మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో అతనికి శిక్ష పడింది. దీంతో దాదాపు 15 ఏళ్లుగా కడప కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలోనే జైలులో ఉన్న యుగంధర్.. చదువు మీద ఆసక్తితో ముందుగా అంబేద్కర్ దూరవిద్య ద్వారా ఇంటర్ పూర్తి చేశాడు. తర్వాత పాత సిలబస్ ప్రకారం రెండు బీఏలు, కొత్త సిలబస్ ప్రకారం మరో రెండు బీఏలు పూర్తి చేశాడు. అనంతరం మూడు ఎంఏలు చదివాడు. వీటితో పాట మూడేళ్ల పాటు జైల్లో పారా మెడికల్ వాలంటీర్‌గా పనిచేశాడు. తాజాగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ సబ్జెక్టులతో బీఏ పూర్తి చేశాడు. ఇందులో 8.02 జీపీఏ సాధించి గోల్డ్ మెడల్‌క ఎంపికయ్యాడు.ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగే అంబేద్కర్ యూనివర్సిటీ 26వ స్నాతకోత్సవంలో పాల్గొని గోల్డ్ మెడల్ అందుకోవాలని యూనివర్సిటీ నుంచి యుగంధర్‌కు ఆహ్వానం అందింది. కాగా, దాదాపు 15 ఏళ్లుగా జైలులో శిక్ష అనుభవిస్తున్న తన కుమారుడికి క్షమాభిక్ష పెట్టాలని యుగంధర్ తల్లి చంగమ్మ ప్రభుత్వాన్ని, అధికారులు వేడుకుంటున్నారు. 'నా కొడుకు 15 ఏళ్లుగా జైలులోనే ఉన్నాడు. నాకు ఆరోగ్యం సరిగ్గా లేదు. ఇటీవల నా భర్త చనిపోయాడు. నన్ను చూసుకునే వాళ్లెవరూ లేరు. ప్రభుత్వం స్పందించి నా కొడుకుకు క్షమాభిక్ష ఇస్తే ఈ వయసులో నాకు అండగా ఉంటారు. యుగంధర్ క్షణికావేశంలో చేసిన తప్పునకు ఇప్పటికే ఏళ్లతరబడి జైలులో మగ్గుతున్నాడు. దయచేసి నా కొడుకును నా దగ్గరకు చేర్చండి' అని చంగమ్మ వేడుకుంటున్నారు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి

**జనసేన అధినేత పవన్ పిలుపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ నగరంలోనూ, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ వరదతో ఎం.జి. బస్టాండ్, పరిసరాలు నీట మునిగాయని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు మొదలుపెట్టాయి. ప్రభుత్వ సూచనలను, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి, వారికి అవసరమైన ఆహారం అందించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు.

## శిల్పారామం లో శారీస్ మేళా

**ఆలరించిన బతుకమ్మ ఉత్సవాలు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి,బతుకమ్మ ,దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు.డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్,చెందేరి,కోట,గుజరాతీ,ఉప్పాడ,బనారస్,కాశ్మీరీ,మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.

## ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యం తగదు

**మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**




**నిజాంపేట్, సెప్టెంబర్ 27, (వార్తాప్రభ) :** బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో హరితవనం కాలనీ కమాన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రింది విషయాలను డిమాండ్ చేశారు.1. ఫ్లైఓవర్ నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలి2. నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి మరియు వివిధ డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయం కొరకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి3. ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి డెడ్ లైన్ విధించాలి 4. ఫ్లైఓవర్ ఉపరితలం పై నిర్మాణాలను పూర్తి చేయడానికి ముందే ఫ్లైఓవర్ కి రెండు పక్కల సర్వీస్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.5. ఫ్లైఓవర్ కి ఇరుపక్కల యూటర్నను క్రాస్ రోడ్డుకు దగ్గరలో ఏర్పాటు చేయాలిఈ అలసత్వం ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమించుతామని, వర్షంలో కూడా ఇంత భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడం చూస్తుంటే ప్రజలు ఎంత విసిగిపోయారో అర్థం అవుతుందని. ప్రజల ఓర్పుని సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని మాజీ కార్పొరేటర్ హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న బాచుపల్లి వాసులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్బారావు దాసి నాగరాజు రచ్చ చక్రధర్ కొండమ నాయుడు వివిధ కాలనీలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ పేరుతో మెడికల్ క్యాంపులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 (వార్తాప్రభ) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశ ఆరోగ్య ముఖచిత్రం మార్చే దిశగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది, ఈ నేపథ్యంలో శనివారం గాజులరామారం డివిజన్లోని శివపురం కాలనీ లో మెడికల్ హెల్త్ సెంటర్ లొ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. కార్యక్రమంలో లీగల్ కన్వీనర్ శివానంద్, అధ్యక్షులు సాయినాథ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ ఠాకూర్,శ్రీనివాస్,రేవతి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ బండారి, శివ సాయి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్, మహేష్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చక్రధర్, క్యాప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, రఘునాథ్, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంస్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో వికసించిన బతుకమ్మ!!

● తీరొక్క పువ్వుతో అందంగా ముస్తాబు ● సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిన స్టూడెంట్స్ ● కోలాటం నృత్యాలు చేసిన లెక్చరర్లు, విద్యార్థినులు ● తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ ● బంగారు బతుకమ్మ ఆశీస్సులు ఆడపిల్లలపై ఉండాలి ● కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**శనివారం రోజు గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో వికసించిన బతుకమ్మ తీరొక్క పువ్వుతో అందంగా ముస్తాబు అయ్యి ఊరేగించబడినది. కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అలాగే మహిళా లెక్చరర్లు అందరూ కలిసి బంగారు బతుకమ్మను అందంగా ముస్తాబు చేసి సత్తు పిండి నైవేద్యం సమర్పించారు. సాంప్రదాయ దుస్తులలో స్టూడెంట్స్ మెరిసిపోయారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, కోల్ కోల్ కోల్... కొమ్మ పూసే కోల్ అని ఆడుతూ పాడుతూ కోలాటం నృత్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జమున మాట్లాడుతూ...... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ అని అన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పూల పండుగ అని స్త్రీత్వం, ప్రకృతి సౌందర్యం, స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సు, భూమి, నీరు, మానవుల మధ్య అంతర్లీన సంబంధాన్ని సూచిస్తుంది అని తెలిపారు. ఈ పండుగను గౌరీదేవిని స్తుతిస్తూ, స్త్రీలు పూలతో అలంకరించిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తూ జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. బంగారు బతుకమ్మ ఆశీస్సులు ఆడపిల్లలపై ఉండాలి అని ఆకాంక్షించారు. నీ బతుకమ్మ వేడుకలలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవి కుమార్ నాగండ్ల, ప్రిన్సిపల్ వెంకన్న, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నైపుణ్యం పెంపుకై చిత్రలేఖనం పోటీలు!!

● ప్రతిభను వెలికితీయడానికి డ్రాయింగ్ కాంపిటీషన్ ● నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలు ● ప్రధాని మోదీ దేశం కోసం పుట్టిన కారణజన్ములు ● రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపుకై చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆదిశగా గత 10 రోజులుగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించామని రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఏర్పాటుచేసిన చిత్రలేఖనం పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమానికి మహిళా నేత సంధ్యారాణి హాజరై మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలు అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఆత్మనిర్భర భారత్ సౌజన్యంతో వికసిత భారత్ దిశగా అడుగులు వేసి స్వదేశీ వస్తువుల తయారీ, వాడకాన్ని ప్రోత్సహించారని విదేశీ వస్తువుల దిగుమతులు గణనీయంగా తగ్గించడం ద్వారా సుంకాల భారాన్ని దేశ ప్రజల మీద పడకుండా చేయగలిగారు అని తెలిపారు. ప్రధాని మోదీ దేశం కోసం పుట్టిన కారణజన్ములు అని కొనియాడారు. విద్యార్థులు చక్కగా చదువు కొని దేశానికి, సమాజానికి సేవ చేసే స్థాయిలో స్థిరపడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి సంజీవ్, కోమల్ల మహేష్, భాస్కర్ రెడ్డి, పవన్, రమేష్, విశ్వాస్, కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధికై ఏటీసీ!!

● సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి కల్పన లక్ష్యం ● విద్యార్థుల భవిష్యత్తుకై కాంగ్రెస్ గొప్ప ఆలోచన ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**యువతి యువకుల నైపుణ్యాభివృద్ధికై అడ్వాన్స్ టెక్నాలజీస్ సెంటర్ ఏటీసీ రాష్ట్ర మంతటా అన్ని నియోజకవర్గాలలో ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఏటిసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... ఏటీసీ శిక్షణా కేంద్రం, ఇది అత్యాధునిక సాంకేతికతలలో శిక్షణను అందిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించడానికి, ప్రస్తుత ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) లను ఏటీసీలుగా మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కేంద్రాలు నిరుద్యోగ యువతకు డిమాండ్ ఉన్న సాంకేతిక నైపుణ్యాలను నేర్పించి, ఉద్యోగ కల్పనలో సహాయపడతాయి అని తెలిపారు.

# రాచకొండ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సిపి

**రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళా పోలీస్ సిబ్బంది**





**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కొత్తగూడెం ఏపీఎం రాంబాబు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ మా సంస్థ మహిళలతో ఆడుతున్నామని అన్నారు బతుకమ్మ పండుగ అనేది సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పలు రకాల పూలతో సాంప్రదాయ బద్ధంగా సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళను అభినందించారు ఈ కార్యక్రమంలో సీసీలు శిరీష భారతి గ్రామ దీపికలు పలువురు మహిళలు పాల్గొన్నారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం!!

**ప్రత్యేక రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాట యోధులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని, బాపూజీ ఆశయాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయన అలుపెరగని పోరాటం చేసి తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

**శ్రీ దుర్గ మాతా కి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,పురం విష్ణువర్ధన్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,భాస్కర్ రెడ్డి,అఖిల్,వినయ్,రేవంత్ రాజ్ ముదిరాజ్,భరత్ గౌడ్,కిరణ్ యాదవ్,రేవంత్,సాయి గౌడ్ మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలి.

**దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినాగుడా రామకృష్ణ నగర్ కాలనీ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని,అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,శాంతి సౌభాగ్యలతో జీవించాలని పిఏసీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రినాథ్ గౌడ్,ప్రసాద్ రెడ్డి,శ్రీనివాస్,సురేష్,హరికృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి

**యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సందర్భంగా శ్రీ ధరణి మల్టీ స్పెషాలిటీ సహకారంతో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. సత్రం ఉపాధ్యక్షులు చుంచు నాగ భూషణం బాపూజీ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు .ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు.

# ఎడిటోరియల్

## జగన్ ఆశలు ఇప్పట్లో నెరవేరనట్టేనా.. ?

వైసీపీ అధినేత, మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ ఆశలు ఇప్పట్లో నెరవేరుతాయా? ఆయనకు అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం హోదా దక్కుతుందా? అంటే.. లేదనే అంటున్నారు న్యాయవాదులు. నిజానికి ఈ మాట ఎవరో చెప్పడం కాదు.. వైసీపీ లీగల్ సెల్ నాయకుల్లోనే అంతర్గతంగా జరుగుతున్న చర్చ. దీనికి కారణం.. సుప్రీంకోర్టేనని కూడా అంటున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో 11 స్థానాలు మాత్రమే దక్కడంతో జగన్ అసెంబ్లీకి రాకుండా భీష్మించారు.తనకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని పట్టుబడుతున్నారు. తద్వారా కేబినెట్ హోదాతోపాటు.. సభ లో ఎక్కువ సేపు.. మాట్లాడే అవకాశం దక్కుతుందని కూడా ఆయన అంచనా వేస్తున్నారు. అయితే.. అనుకున్న విధంగా అయితే ఆశలు నెరవేరడం లేదు. సంఖ్యా బలం లేనందున తాము ఏమీ చేయలేక పోతున్నామని స్పీకర్ చెబుతున్నారు. ఇక, సభానాయకుడిగా చంద్రబాబు కూడా ఈ విషయంపై తేల్చేశారు. ప్రజలే ఇవ్వంది.. తాము ఎలా ఇస్తామని.. ప్రశ్నిస్తున్నారు. దమ్ముంటే రావాలని సవాల్ రువ్వుతున్నారు.ఇదిలావుంటే.. ఇప్పటికే ఒకసారి హైకోర్టులో తనకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇప్పించాలని కోరుతూ.. జగ న్ పిటిషన్ వేశారు. దీనిలో స్పీకర్ ను ప్రతివాదిగా చేర్చారు. అయితే.. హైకోర్టు స్పీకర్ పేరును తీసేసింది. ఇదిలావుంటే.. స్పీకర్ కూడా.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారు. తాజాగా మరోసారి జగన్ హైకోర్టు ను ఆశ్రయించి.. మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. స్పీకర్‌ను వివరణ కోరింది. ఇదిలావుంటే.. ఈ కేసు హైకోర్టులో తేలేందుకు.. మరింత సమయం పట్టనుంది.ఎందుకంటే స్పీకర్ వైపు నుంచి నిర్దిష్ట సమయంలో సమాచారం అందినా.. ఇతర వాదనలు పూర్తయ్యే సరికి కాలహరణం తప్పదు. ఒకవేళ.. హైకోర్టులో జగన్‌కు సానుకూలంగా తీర్పు వచ్చినా.. సర్కారు చూస్తూ ఊరుకోదు. పైగా స్పీకర్ కూడా తన హక్కులను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తారు. దీనిలో భాగంగా ఇరు పక్షాలు కూడా.. సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఖాయం. అక్కడ విచారణ జరిగి.. తీర్పు లేదా ఆదేశం వచ్చేసరికి మరింత సమయం పడుతుంది. సో. మొత్తంగా చూస్తే.. ఈ కేసు విచారణ పూర్తయ్యే సరికి మళ్లీ ఎన్నికల సమయం వచ్చేసినా ఆశ్చర్యం లేదన్నది వైసీపీ లీగల్ సెల్ నాయకులు చెబుతున్న మాట. కానీ, జగన్ మాత్రం తీర్పు రేపే వస్తుందన్న ధీమాతో వ్యవహరిస్తుండడం గమనార్హం.

## శ్రీ కాత్యాయని దేవిగా దర్శనం ఇచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారు



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో శనివారం ఆరో రోజు అమ్మవారుశ్రీ కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ దేవి కరుమారి అమ్మ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి ఆధ్వర్యంలో నిత్యం జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ని వేలాదిమంది దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ధ్యానం చేస్తుండగా అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అచౌకర్యాలు కలుగకుండా తగినంత చర్యలు చేపట్టారు. ఉదయం ప్రసాదాలు, మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దిశగా పరుగులు తీస్తూ.......**

## డ్రోన్ నిఘా నేత్రాలతో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతున్న ట్రాఫిక్ పోలీసులు





విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్టీఆర్ డిస్టిక్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు అదేశాలు మేరకు క్రైమ్ డిసిపి/ట్రాఫిక్ ఇంచార్జ్ ,డాక్టర్ కే తిరుమలేశ్వర రెడ్డి దసరా సందర్భంగా నిర్వహిస్తున్న బందోబస్తు ట్రాఫిక్ పాయింట్లను బ్యారేజ్ వద్ద నుండి డ్రోన్ కెమెరా ద్వారా టెక్నాలజీ సహాయంతో పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ కట్ ఆఫ్ పాయింట్లను, అక్కడ ఉన్న ట్రాఫిక్ రద్దీని డ్రోన్ కెమెరా ద్వారా చూస్తూ సంబంధిత అధికారులకు సూచనలలిచ్చారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. కుమ్మరిపాలెం సెంటర్ గద్ద బొమ్మ సెంటర్ ,రాజీవ్ గాంధీ పార్కు వద్ద గల కనకదుర్గ ఫ్లై ఓవర్ ఎంట్రన్స్, తాడేపల్లి అవుట్ పోస్ట్ తదితర కటాఫ్ పాయింట్లను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి సిబ్బందికి ఇచ్చారు. ఈ విధంగా దసరా బందోబస్తు సందర్భంగా నిర్వహిస్తున్న అన్ని ట్రాఫిక్ పాయింట్లను డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు , వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పై మరోసారి గళం విప్పిన ఎమ్మెల్యే సుజనా చౌదరి..



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈ రోజు అసెంబ్లీ జీరో అవర్ లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కొన్ని సమస్యలను ప్రస్తావించారు..ఐదేళ్ల పాటు అమరావతి రైతుల ఆర్తనాదాలు విన్నాను. వాళ్ల పోరాటంలో నేను సహకరించాను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా ఇప్పటివరకు రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.. గత అసెంబ్లీ ఈ అంశం పై ప్రశ్నించిన సందర్భంలో ఈ సమస్య చాలా ముఖ్యమైనది కాబట్టి 2 గంటల చర్చ పెడదాము అని స్పీకర్ చెప్పారు. కానీ చర్చ జరగలేదు, సమస్య పరిష్కారం కాలేదు .రుషికొండ నిర్మాణ విషయంలో ఖర్చు గానీ, పర్యావరణ అనుమతుల్లో చాలా అవకతవకలు జరిగాయి..ఈమేరకు నేను స్పీకర్ గారికి15 నెలల క్రితమే మూడు పేజీల లేఖ రాశాను..ఇంకా పాత ప్రభుత్వ వాసనలే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి..గత ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను అక్రమంగా విధుల నుంచి తొలగించి, ఎన్నికల నిర్వహణకు విఘాతం కల్గించిన అధికారి సాయి ప్రసాద్ కు ప్రస్తుత ప్రభుత్వంలో ప్రమోషన్ ఇచ్చి కీలక పదవి ఇచ్చినట్లు తెల్సింది..ఇది వాస్తవమేనా వాస్తవమైతే అతన్ని ఎన్నికల విధుల నుంచి దూరంగా ఉంచి చర్యలు తీసుకోవాలి..

# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దర్శనమిచ్చిన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మిఅమ్మవారు







విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 27: (వార్తా ప్రభ ప్రతినిధి) దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శనివారం శ్రీ లలితా త్రిపరసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ప్రారంభమైన ఆరవ రోజున తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్ టైల్స్ స్పెషల్ సెక్రటరీ శిశోడియా, సెక్రటేరియట్ సీఎం ప్రోటోకాల్ రామసుబ్బయ్య, సెక్రటేరియట్ ఎండోమెంట్స్ సూపరింటెండెంట్ ఎం. సుధాకర్, రాజమండ్రి జాయింట్ కలెక్టర్ చిన్నరాయుడు , గౌతమ్ స్కూల్స్ అధినేత నల్లాన సూర్యారావు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన మూలా నక్షత్రం ,శ్రీ సరస్వతి దేవి అలంకారం దృష్ట్యా భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానానికి వస్తారని, దానికి అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. దసరా మహోత్సవాల్లో ప్రతినిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతిస్తున్నట్లు వివరించారు. దేవస్థానం ప్రాంగణంలోని కళావేదికపై ప్రతిరోజు సాయంత్రం వేళల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయని చెప్పారు .కళాకారులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఉచిత రీతిన సత్కరిస్తున్నట్లు వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), కమిటీ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్ , తమ్మిన సూర్యకుమారి , తొత్తడి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఆరో రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం





విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆరో రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చినట్టు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, వెల్లడించారు , శనివారం భీమనవారిపేట పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆరో రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు, నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో , , భక్తులు అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారి పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ సంవత్సరం దసరా 11 రోజులు రావడంతో 11 రోజులు 11 అవతారాలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ప్రజలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పట్ల అవగాహన పెంచుకోవాలి

**ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు పిలుపు**




విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వ బ్యాంకు ఖాతాదారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పి ఎమ్ జే జీ పి వై పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిన వుండాలని ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ మేనేజర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం రాయనపాడు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ గూడవల్లి హిమబిందు, గొల్లపూడి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ప్రసాద్, ఇబ్రహీంపట్నం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వంశీ, వెగన్ వర్క్ షాప్ బ్రాంచ్ మేనేజర్ మృతుంజాయ్,ఫిల్డ్ ఆఫీసర్ మేనేజర్ సంతోషం ఆధ్వర్యంలో విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఓ పంక్షన్ హాల్లో శనివారం పి ఎమ్ జే జే బి వై పథకం ద్వారా లబ్ధిదారు కుటుంబానికి 2,00000/ రూపాయల చెక్ అందజేశారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా.. రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.... బ్యాంకు ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ని తెస్తున్న సంక్షేమ పథకాలు అమలు పట్ల అవగాహన కలిగిన ఉండాలన్నారు.

## మర్యాద పూర్వక కలయిక



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే సుజనా చౌదరి ని తుంకూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. కర్ణాటకలోని తుంకూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వర్లు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు .తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలవడంతో సుజనా వారిని ఆహ్వానించారు . అనంతరం పలు అంశాలపై చర్చించారు.

## అమ్మ అనుగ్రహంతో... రాష్ట్రం పురోగమించాలి...

**శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్న బ్రాహ్మణ కార్పొరేషన్, శాప్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్లు**



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) దసరా ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు జగన్మాతను దర్శించుకున్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్,రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్,శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు,విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రణవ్ గోపాల్, లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మలమూలపుటమ్మ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందించారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా ..

**స్వగ్రామంలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**






విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)పెద మద్దాలి, భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి.తమ స్వగ్రామం పామర్రు మండలం, పెద మద్దాలి గ్రామంలో కొలువైన భ్రమరాంబ మల్లేశ్వర స్వామిని మాజీ కేంద్ర మంత్రి వర్యులు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి దర్శించుకున్నారు.ఆలయ ఈ ఓ ,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు సుజనా కు స్వాగతం పలికారు. ఆలయం లో ఎమ్మెల్యే సుజనా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సుజనా చౌదరి ని కోరారు. భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయం విష్ణాలయం,అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలపడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.తమ తాతయ్య, ఊరు పెద మద్దాలి రావడం సంతోషం గా ఉందని ఎమ్మెల్యే సుజనా తెలిపారు .అనంతరం తమ నాన్న ,తాతయ్య నివసించిన ఇంటికి వెళ్లి పరిశీలించారు.గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడారు..చిన్న నాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే సుజనా గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడం తో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ గంగానమ్మ వారు



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమఎనియోజకవర్గం చిట్టినగర్ కుండల మార్కెట్ వీధిలోశ్రీ శ్రీ శ్రీ గంగా- దర్గా- మారెమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలోశరన్నవరాత్రిమహెత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకుపెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా దేవిఉపాసకురాలు తమ్మిన రవీనా మాట్లాడుతూ. దేవి శరన్నవరాత్రులసందర్భంగా. ప్రతిరోజు ఉదయం అమ్మవారికి భక్తులచే కుంకుమపూజలతో పాటు.. ప్రతిరోజు సాయంత్రం అమ్మవారికి సంబరాలు.అమ్మవారికి సారెలు. అమ్మవారి పసుపు కుంకుమ పట్టు వస్త్రాలు“అనేక చోట్ల నుంచి భక్తులు తీసుకురావడంజరుగుతుందన్నారు. ఈవైభవాన్ని చూసేందుకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆమెవివరించారు. అమ్మవారి ని పూజించిన వారికిఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు భక్తుల ఇంట వర్ధిల్లుతాయి. దేవి ఉపాసకరాలు తమ్మిన రవీనాఅన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ వారిసహకారంతో కార్యక్రమం అత్యంత ఘనంగా జరుగుతుందని అన్నారు...

# ఎన్టీఆర్ జిల్లా టీచ్చర్స్ విభాగం అధ్యక్షులుగా యరడ్ల ఆంజనేయ రెడ్డి నియామకం



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)వైసీపీ లో పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంకి మంచి గుర్తింపు లభించిందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకుల్లో పండగ వాతావరణం నెలకొంది. విద్యావేత్త గా విద్యా దాతగా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న సీనియర్ వైసీపీ నాయకుడు, విజేత స్కూల్స్ అధినేత కు సముచిత స్థానం దక్కింది. పార్టీ అధ్యక్షులు వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన యారడ్ల ఆంజనేయ రెడ్డి ని పార్టీ “ఎన్టీఆర్ జిల్లా టీచర్ల విభాగ అధ్యక్షులు”గానియమించినట్టు-పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం నియామక పత్రాన్ని అందించారు. తమ సహచర టీచర్ కి సముచిత స్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వైసీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ సాయి చరిత శతకము ద్వితీయ సంపుటి పుస్తకావిష్కరణ.

**సాయి బోధనలు మరియు జీవనశైలి సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకం.**

**మచిలీపట్నం సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పల్లావఝుల వెంకట శైలజ చే రచించబడిన శ్రీ సాయి చరిత శతకము ద్వితీయ సంపుటి పుస్తకమును శనివారం జిల్లా కోర్టు సెంటర్ లోని షిరిడి సాయిబాబా మందిరంలో ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మికవేత్త, కె ఎస్ ఆర్ హేమంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సాయి చరిత శతకము ద్వితీయ సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ షిరిడి సాయిబాబా హిందూ ముస్లిం భక్తులకు మార్గదర్శకుడని, ఆయనను ఒక సాధువుగా, యోగిగా మరియు భగవంతుని అవతారంగా భక్తులు



కొలుస్తూ ఆయన చెప్పిన తత్వాలను ప్రజలు మమేకం చేసుకుని తమ జీవితాలను సక్రమమైన మార్గంలో నడిపించుకోవాలని కోరారు. సాయిబాబా తత్వం భక్తి, విశ్వాసం, సహనం, సత్యం, సేవలపై ఆధారపడి ఉంది అన్నారు. సాయిబాబా జీవితం మనకు చెబుతున్నది ఏమిటంటే మనిషి మతం, జాతి చూడకుండా ప్రేమతో జీవిస్తే అదే నిజమైన భక్తి అని తెలిపారు. రచయిత్రి వెంకట శైలజ రాసిన శ్రీ సాయి చరిత శతకము సామాన్య భక్తులకు కూడా అర్ధమయ్యే విధంగా 108 పద్యాలలో పొందుపరిచి చక్కటి వివరణతో పుస్తక రూపంలో రచించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్, ఆర్ వి ఎస్ మురళీధర్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, పి. వి. రమణారావు, న్యాయవాది, రామిశెట్టి మురళీకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపట్ల అవగాహన ముఖ్యం



**ఉయ్యూరు టౌన్, సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)–** సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆయా నేరాలు నిర్మూలించ వచ్చని ఉయ్యూరు టౌన్ సిఐ టీవీవీ రామరావు చెప్పారు. ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి ఆధ్వర్యంలో విశ్వశాంతి పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో సుమారు 700 మంది ఎన్ సిసి క్యాడట్స్ పాల్గొన్నారు. వారికి సైబర్ సెక్యూరిటీ క్రైం పట్ల అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ రామారావు మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని యాప్ లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. ప్రజల అవసరాలు, బలహీనతలను ఆసరాగా తీసుకొన్న కొంతమంది ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జె డబ్ల్యు అధికారి సూరజ్, జీసిఐ హారిక, పి ఐ స్టాఫ్ బిస్ట్, ఎన్సిసి అధికారులు జాన్సన్, కల్పనా, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఈ–పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి ఇటీవలి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించిన అంశాలు, సమస్యలపై చర్చ రెండవ రోజు కొనసాగింపుగా వివిధ శాఖల అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ%–%పంట నమోదు పూర్తి చేయాలన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించి రైతులు పంటను కోల్పోతే నష్టపరిహారం, పంట బీమా పొందేందుకు, ధాన్యం కొనుగోలు వంటి వాటికి ఈ%–%పంట నమోదు తప్పని సరి అయిన నేపథ్యంలో ఆలస్యం చేయకుండా గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాత సుఖీభవపీఎం కిసాన్, తల్లికి వందనం పథకాల కింద నగదు జమ కాని లబ్ధిదారుల సాంకేతిక




సమస్యలను పరిష్కరించాలన్నారు. బ్యాంక్ ఖాతాను తెరవటం, బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ నంబర్ అనుసంధానం చేయడంపై లబ్ధిదారులకు వివరించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

## మండవల్లి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

**కైకలూరు సెప్టెంబర్ 27 (వార్తా ప్రభ)**కైకలూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ను ఈ రోజు సాయంత్రం కైకలూరు,ఏలూరు రోడ్‌లోని వారి కార్యాలయంలో నూతనంగా నియమితులైన మండవల్లి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండవల్లి మండల రైతు విభాగ అధ్యక్షులుగా బుర్ల భోగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులుగా బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నేతల నాగరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ ఇస్మాయేలు, క్రిస్టియన్ మైనారిటీ విభాగ అధ్యక్షులుగా జంగం రామదాసు, పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులుగా పెరుమాళ్ల వీర వెంకట సత్యనారాయణ, వాలంటీర్స్ విభాగ అధ్యక్షులుగా కోంద్రు రమ్య, చేనేత విభాగ అధ్యక్షులుగా వల్లూరి దుర్గా, వైయస్సార్ టి ఎఫ్ విభాగ అధ్యక్షులుగా చిగురుపాటి వినోద్, అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా కురేళ్ల స్వప్నలత, సాంస్కృతిక విభాగ అధ్యక్షులాగా చోరీ పేతురు, సోషల్ మీడియా విభాగ అధ్యక్షులుగా వల్లూరి శివరామకృష్ణ, వికలాంగుల విభాగ అధ్యక్షులుగా కాగిత నాగబాబు, ప్రచార విభాగ అధ్యక్షులుగా దోసనపూడి నాంచారయ్య బాధ్యతలు స్వీకరించారు. వారు డీఎన్ఆర్‌ను కలిసిన అనంతరం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, మండవల్లి మండల పార్టీ అధ్యక్షుడు బేతపూడి ఏశావు రాజు, నియోజకవర్గ



పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు గుడివాడ సత్యవరప్రసాద్ (బాబీ), మండల ఉపాధ్యక్షుడు చిన్ని కృష్ణ యాదవ్, జిల్లా మహిళా విభాగ కార్యదర్శి అర్జా విజయదుర్గ, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శొంఠి వీర ముసలయ్య, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొమ్మనబోయిన రాజేష్, తిరుమల కొండారెడ్డి, దాసరి ప్రసాద్, లింగాల ఎంపీటీసీ సభ్యులు కమదాన నాయని బాబు, కొల్లా రంగ ప్రసాద్ (చిన్ని), కుర్మా నాగేశ్వరరావు, కోటే ప్రదీప్, బుల్లవరపు బాబు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మట్టగుంటలో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం.

**మహిళలు ప్రభుత్వ వైద్య శిబిరాలు ఉపయోగించుకోవాలి- ఆండ్రాజు శ్రీనివాసరావు**




**కలిదిండి సెప్టెంబర్ 27 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన వైద్య శిబిరంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పని ఒత్తిడిలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోకా శ్రీనివాసరావు, నాగిడి వీరబ్రహం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాయని, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ వంటి పథకాల ద్వారా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా జీవించే అవకాశాలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలంక ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కురుబల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంక్షేమ సంఘ ప్రతినిధులు బెల్లెరెడ్డి ప్రసాద్, కార్యదర్శి మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## జీర్ణోద్ధరణకు విరాళాల వెల్లువ...



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానాల పునర్నిర్మాణ పనులకు శనివారం దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తాయి. హైదరాబాద్‌కు చెందిన నిమ్మగడ్డ వెంకటేశ్వర వరప్రసాద్, కష్ణవేణి దంపతులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. అలాగే యలమంచిలి నాగేశ్వరరావు, స్వర్ణసీత, నందకుమార్ రూ.10,116ను అందించారు. అలాగే పెదగొన్నూరుకు చెందిన బత్తుల నాగేశ్వరరావు స్మారకార్థం మాలతి రూ.10,116ను అందజేశారు. గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, నెహ్రూ పశువుల సంత కమిటీ కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, సభ్యులు పోలవరపు వెంకట్రావు, చాపరాల సుధాకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగెళ్ల నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ తల్లి



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా నవరాత్రుల్లో భాగంగా మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ తల్లితో పాటు అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగాను, కౌతవరం శ్రీ గంగా పార్వతీ సమేత గౌతమేశ్వరాలయంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగాను, డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో అమ్మవారు శ్రీ విజయలక్ష్మీ దేవిగాను శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. విశేషాభిషేకాలను అందుకున్న అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## కనక మహాలక్ష్మి దేవస్థానం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా నవరాత్రులలో ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారికి విశాఖపట్నంలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం తరపున దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె. శోభారాణి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ఆలయం నుంచి మరొక ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించే ఈ సత్సాంప్రదాయం కొనసాగాలని చెప్పారు. ఇంద్రకీలాద్రి భక్త జనసంద్రంగా మారినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర శారదీయ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27 సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి))**అమ్మవారి నవదుర్గలలో ఆరో రూపం కాత్యాయని 'కత్య అనే రుషి తనకు పార్వతీమాత కుమార్తెగా జన్మించాలని తపస్సు చేస్తే అతనికి కూతురుగా జన్మించింది. కనుకనే కాత్యాయని అనే పేరు వచ్చింది. మహిషాసురుణ్ని వధించడానికి బ్రహ్మవిష్ణు మహేశ్వరులు తమ తేజస్సుల అశంతో దేవిని సృష్టిస్తారు. మొట్టమొదట ఈ



కాత్యాయనిని మహర్షి పూజిస్తారు. ఈమె ఆశ్వయుజ శుక్లసప్తమి, అష్టమి, నవమి తిథుల్లో పూజలందుకుని విజయదశమినాడు మహిషాసురుణ్ని వధిస్తుంది. ఈమె స్వరూపం, దివ్యం, భవ్యమూ, బంగారు వన్నెతో మెరుస్తూ ఉంటుంది. నాలుగు భుజాలతో కుడిచేతులలో అభయముద్రనూ, వరదముద్రనూ కలిగి ఉంటుంది. ఈమె ఎడమ చేతిలో ఖడ్గమూ, మరొ చేతిలో పద్మంతో సింహం తో శోభిల్లుతుంది..

## నేడు పవిత్ర సంగమం వద్ద దసరా ముగ్గుల పోటీ

**విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు**




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**దసరా సందర్భంగా పవిత్ర సంగమం వద్ద నిర్వహిస్తున్న విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాల్లో మరో ఆకర్షణీ కార్యక్రమం ప్రారంభించారు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు... దసరా సందర్భంగా మహిళా మణుల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. నేడు ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. అనంతరం మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన మహిళలకు రూ 3116,2116,1116 నగదు బహుమతులను అందిస్తారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉత్సవాలు మహిళలను భాగస్వాములు చేసే విధంగా ఆకర్షణీయ కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమైన తెలిపారు. ఇందులో ఔత్సాహిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## పాశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తున్న పాశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వారి సేవలను కొనియాడారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని బందరు డివిజన్ పరిధిలోని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ కిట్లు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ఘనమైనదని కొనియాడారు. అలాంటి వారి సంక్షేమాన్ని కాపాడవలసిన బాధ్యత ఉందని, వారికి శానిటరీ కిట్లు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య భద్రత కల్పించామన్నారు. వ్యర్థాలను తొలగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలకు గురై మరణించినా, శాశ్వత వైకల్యం కలిగినా వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు రూ.10 లక్షల విలువైన బీమా సౌకర్యం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోయ నాగమణి, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, ఇతర అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కైకలూరులో పలుచోట్ల డాగ్ స్క్వాడ్ తో పోలీసులు తనిఖీలు.

**అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులు కనబడితే 112 కి ఫోన్ చేయండి.**



**కైకలూరు సెప్టెంబర్ 27 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కైకలూరు పట్టణంలో డాగ్ స్క్వాడ్ విస్తృత భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కైకలూరు టౌన్ ఎస్ఐ వెంకట్ కుమార్ పాల్గొని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, శ్యామలంబ అమ్మవారి ఆలయం, పరిసర దేవాలయాలు, లాడ్జీలు, సినిమా థియేటర్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అధికారులు రద్దీ ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ చర్యలతో పట్టణ ప్రజల్లో భద్రతా విశ్వాసం పెరిగింది. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ "ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు గమనించిన వెంటనే డయల్ 112 లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి"అని అన్నారు.

# జిహెచ్ఎంసీ పరిధిలో పేదలకు త్వరలో తీపికబురు

**అపార్ట్‌మెంట్ తరహాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద త్వరలో ఇండ్ల మంజూరు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు అపార్ట్‌మెంట్ తరహాలు ఇండ్లను అందించేలా తీయటి కబురు త్వరలో చెబుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిహెచ్ఎంసీ పరిధిలోని కంటోన్మెంట్ నియోజక వర్గంలోగల రసూల్ పురలో 344 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సహచర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే గణేష్ తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 30 నుచి70 గజాలున్నాసరే స్థానికంగా నివసించే వారికి అపార్ట్‌మెంట్ తరహాలో ఇండ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల సమయంలో తాను ఈ ప్రాంతంలో మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేసి ఇస్తానని మాట ఇచ్చానని దానిని నెరవేర్చామని తెలిపారు. నాటి ప్రభుత్వంలో దొరవారు పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారించారని, ఆనాడు ఏడాదికి లక్ష ఇండ్లు కట్టినా పదేళ్లలో పదిలక్షల ఇండ్లు పేదలకు వచ్చేవని అన్నారు. కానీ పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తొలివిడతగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి సంకల్పించిందన్నారు. మరో మూడు విడతల్లో కూడా మంజూరు చేస్తామని దీనిలో భాగంగా జిహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే గణేష్‌లు ప్రస్తావించిన అంశాలమేరకు వాజ్‌పేయి కాలనీలో మొండిగోడలతో ఉండిపోయిన ఇండ్లను పూర్తిచేసి లబ్దిదారులకు ఇచ్చేలా మంత్రి సభాముఖంగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేసి నెలరోజులలోగా పేదలకు కానుకగా అందిస్తామని వెల్లడించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తాత ముత్తాతల నుంచి నివసిస్తున్నవారి భూములను ఫ్రీహోల్డ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున తగు సాయాన్ని అందిస్తామని దీనికోసం ఎంపీ రాజేందర్ కేంద్ర ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు తేవాలని మంత్రి పొంగులేటి సూచించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో సౌకర్యాలతో కూడిన శ్మశానవాటికను నిర్మిస్తామని ఈ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల సాధించాలని కూడా ఎంపీ ఈటలకు సూచించారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి గతంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పేదల ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొంటున్నందుకు తన జన్మధన్యమైందని మంత్రి పొంగులేటి అన్నారు. అనంతరం పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

## ఆరు బిల్లులకు ఆమోదం..శాసనమండలి
# నిరవధిక వాయిదా



**అమరావతి: సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ శాసనమండలి ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి ( వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

# సద్దుమణిగిన బాలయ్య-చిరు వివాదం





**విజయవాడ,సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత కొద్ది రోజులుగా సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన నటులు బాలకృష్ణ, చిరంజీవి మధ్య వివాదానికి తెరపడింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా మొదలైన ఈ వ్యవహారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యంతో సద్దుమణిగింది. ఇటీవల ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సినీ పరిశ్రమ సమస్యలపై మాట్లాడుతూ, గతంలో అప్పటి సీఎం జగన్‌తో చిరంజీవి గట్టిగా మాట్లాడిన తర్వాతే చర్చలకు వచ్చారని వ్యాఖ్యానించారు. దీనిపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెంటనే స్పందించి, చిరంజీవి గట్టిగా మాట్లాడలేదని సభలోనే ఖండించారు. ఈ సంవాదంపై మెగా అభిమానులు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబు మౌనంపైనా చర్చ జరిగింది.

**చిరంజీవి వివరణ, సీఎం జోక్యం**ఈ పరిణామంపై చిరంజీవి బహిరంగంగా వివరణ ఇచ్చారు. తాను జగన్‌తో గట్టిగా మాట్లాడలేదని, ఆయన ఎంతో సాదరంగా ఆహ్వానించి చర్చలు జరిపారని తెలిపారు. ఆ చర్చల ఫలితంగానే తన 'వాల్తేరు వీరయ్య', బాలకృష్ణ నటించిన 'వీర సింహారెడ్డి' చిత్రాల టికెట్ ధరలు పెరిగాయని గుర్తుచేశారు. ఆనాటి సమావేశానికి బాలకృష్ణను కూడా ఆహ్వానించామని, ఆయన అందుబాటులో లేకపోవడంతోనే హాజరు కాలేదని చిరంజీవి వెల్లడించారు. వివాదం ముదరకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకున్నారు. అసెంబ్లీలో ఆ సంవాదం జరగకుండా ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సూచనతో, తన వ్యాఖ్యలు అపార్థాలకు దారితీశాయని గ్రహించిన బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, వాటిని సభా రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు. దీంతో చిరంజీవి-బాలకృష్ణ మధ్య మొదలైన ఈ రాజకీయ-సినీ వివాదం సద్దుమణిగింది.

# .అమ్మవారికి సారె, చీర సమర్పించిన చీపురుపల్లి వారి కుటుంబం...



**కాకినాడ రూరల్/ కరప సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురు గ్రామంలో దసరా నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆరవ రోజైన శ్రీ కనకదుర్గ అమ్మవారికి ఈరోజు శ్రీ లలిత అన్నపూర్ణ దేవి అలంకరణలో ఉండడంతో గ్రామంలోని ప్రతి ఒక్కరు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో అందరూ క్షేమంగా ఉండాలని ఆ అమ్మలగన్న అమ్మను దర్శించుకుని కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా మా గ్రామంలో కొలువై ఉండాలని అమ్మవారికి చీపురుపల్లి వారి వీధి మహిళలు ఆ తల్లికి భారీ ఎత్తున చీరెసారి సమర్పించారు.రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శి చీపురుపల్లి జయేంద్ర బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

# అమెరికాలో ఉంటున్న విద్యార్థులు, ఓ.పి.టీ. అభ్యర్థులకు రూ. లక్ష డాలర్ల ఫీజు వర్తించదు

**అమెరికా ఇమిగ్రేషన్ నిపుణుల స్పష్టీకరణ**
**ప్రజా భవన్ లో హెచ్-1 బి అవగాహన సెమినార్**



**హైదరాబాద్ :సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమెరికాలో ఎఫ్ వన్ విద్యార్థులు, ఓ పి టి లో ఉన్న అభ్యర్థులు హెచ్ వన్ బి వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే లక్ష రూపాయల డాలర్లు ఫీజు వర్తించదని అమెరికా ఇమిగ్రేషన్ నిపుణులు స్పష్టం చేశారు. శనివారం ప్రజాభవన్ లో సీఎం ప్రవాసి ప్రజావాణి నిర్వహించిన హెచ్ -1 బి ఇంటరాక్టివ్ సెషన్ లో పలువురి అనుమానాలను యూఎస్ఏ ఇమిగ్రేషన్ నిపుణులు నివృత్తి చేశారు. భారతదేశంతో సహా ఇతర దేశాల నుంచి కొత్తగా అమెరికా హెచ్ వన్ బి వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే లక్ష రూపాయల ఫీజు వర్తిస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగం చేస్తూ ఇతర సంస్థలకు మారిన ఇలాంటి ఫీజు ఉండదని వారు తెలిపారు. హెచ్ ఫోర్ వీసా ఉన్న దంపతులు హెచ్1బిలోకి మారేందుకు దరఖాస్తు చేసుకున్నా కూడా లక్ష రూపాయల డాలర్ ఫీజు వర్తించదు అని అమెరికా ఇమిగ్రేషన్ నిపుణులు పేర్కొన్నారు. అమెరికా హెచ్ వన్ బి దరఖాస్తు చేసుకునే అంశంలో ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా సీఎం ప్రవాసి ప్రజావాణిలో సంప్రదిస్తే నివృత్తి చేస్తామని స్టేట్ కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఇంటరాక్టివ్ స్టేషన్ లో అమెరికా నుంచి జూమ్ ద్వారా వర్జీనియా స్టేట్ సెన్సస్ కమిషనర్ శ్రీధర్ నాగిరెడ్డి, అమెరికా రిపబ్లికన్ పార్టీ నాయకులు బంగారు రెడ్డి పాల్గొనగా, ప్రజా భవన్ నుంచి అమెరికన్ ఇమిగ్రేషన్ అటార్నీ జాష్ డార్లింపెల్, ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ వినోద్ కుమార్, ఇమిగ్రేషన్ నిపుణులు హరికృష్ణ, సీఎం ప్రవాసి ప్రజావాణి స్టేట్ కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఆర్టిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత





**పెదన సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెదన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో శ్రీదేవి శరన్నవరాత్ర దసరా మహోత్సవములు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. 6వరోజు భక్తులకు శ్రీ లలితాత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత. ఈరోజు ఉభయ దాతులైన పెదన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు భోదినపల్లి శ్యాంప్రసాద్ నాగలక్ష్మి వంకదారు బాల వెంకట నాగ నారాయణ గుప్తా లక్ష్మి కొల్లూరి నాగభూషణం హేమఅపర్ణ వెంకట దంపతులచే ఉదయం తీర్థపు బిందె ఊరేగింపు గణపతి పూజ శివపార్వతులకు అభిషేకం శ్రీ వాసవి మాత ఉత్సవిగ్రహానికి అభిషేకములు శ్రీ లలితాత్రిపురసుందరి దేవి హోమం తదితర పూజా కార్యక్రమాలను వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో కోట సతీష్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమంలో 100 మంది మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెదన కార్యవర్గ సభ్యులు మహిళా భక్తులు లలిత పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు.శ్రీ వాసవి క్షేత్రము నుండి ఆర్యవైశ్య మహిళలు మహిళ భక్తులు పెదన పురవీధులలో జ్యోతులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య బాలబాలికలు బాలురుప్రదర్శించిన కోలాటం కర్ర సాము ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పెదన పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఉభయ దాతలు భోదినపల్లి శ్యాంప్రసాద్ కొల్లూరి నాగభూషణం వంకదారు బాల వెంకట నాగనారాయణగుప్తా కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ నుండి 4 జిల్లాలకు చోటు

***నారాయణపేట, గద్వాల, జనగామ, నాగర్ కర్నూల్ జిల్లాలను పీఎం డిడి కేవై జాబితాలో చేరుస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలి***
***కేంద్రం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల***



**హైదరాబాద్ :సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, గద్వాల, జనగామ మరియు నాగర్ కర్నూల్ జిల్లాలను పథకంలో చేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసి, తాజాగా ప్రారంభమైన లిప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన లో తెలంగాణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజతలు తెలియజేశారు.ఉత్పాదకత పెంపు, పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచేవిధంగా ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఒక చారిత్రాత్మక మార్పు తెచ్చే పథకం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రం నుండి ఎంపిక కాబడిన 4 జిల్లాలకు రూ.960 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ ఉత్పాదకత చూపుతున్న జిల్లాలలోని రైతులకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన జిల్లాలను ఈ పథకంలో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పాటు ఈ పథకాన్ని పూర్తిగా అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో జిల్లా స్థాయిలో పటిష్టమైన ప్రణాళికలను సిద్ధం చేస్తామని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు

# కూకట్ పల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...



**కూకట్ పల్లి, సెప్టెంబర్27(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి పాత గ్రామంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి బతుకమ్మను అందంగా పూలతో అలంకరించి తీసుకుని వచ్చి కూకట్ పల్లి గ్రామంలో ఒకచోట ఉంచి వాటి చుట్టూ ఆడి పాడి ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కి చెందిన కురుమయ్య గారి జగత్రావు కుమార్తె కుర్మయ్య గారి శరణి ఏర్పాటు చేసిన బతుకమ్మ పలువురుని ఆకర్షించింది.ఆటపాటలతో బతుకమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్ పల్లి లో నీ పిఎన్ఎం స్కూల్ సమీపంలో నిమజ్జనం చేశారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో కఠిన సవాళ్ళు

**(సి.హెచ్.ప్రతాప్)** భారతదేశం 2025 నాటికి బాల కార్మిక సమస్యను పూర్తిగా అంతమొందిస్తామని ప్రకటించింది. కానీ ఆ గడువు సమీపించిన ఈ రోజుల్లోనూ పరిస్థితి మనసును కలిచివేస్తోంది. పేదరికం, విద్యాసంస్థల మూతపడటం, ముఖ్యంగా అమ్మాయిల భుజాలపై ఇంటిపనుల భారముపడటం ఇవన్నీ కలిసి లక్షలాది చిన్నారులను విద్యా హక్కు నుండి దూరం చేస్తున్నాయి.ప్రభుత్వం చట్టపరమైన చర్యలను బలోపేతం చేసి, పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, డిజిటల్ విద్యా విధానాలను అందుబాటులోకి తెచ్చింది. ఈ చర్యల వల్ల ఒక దశలో కోట్లాది పిల్లలు తిరిగి బడులకెళ్లగలిగారు. అది ఆశాజనకమైన పరిణామం. కానీ, నేటికీ దాదాపు 50 లక్షల మంది (5 నుండి 17 ఏళ్ల వయస్సు గల పిల్లల్లో సుమారు 2 శాతం) ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ లెక్కల్లో ఇంటిపనులు చేసే చిన్నారులు చేరకపోవడం మరింత ఆందోళనకరం. వంటచేయడం, ఇల్లు శుభ్రం చేయడం, తమ్ముళ్లను చూసుకోవడం వంటి పనుల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మాయిలు తమ అమూల్యమైన బాల్యాన్ని కోల్పోతున్నారు.సర్కారు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా, అవి అత్యంత వెనుకబడిన వర్గాల పిల్లలకు సరిగా చేరడంలేదు. కారణం స్పష్టమే సమీప పాఠశాలలు మూతపడటం, కొత్త పాఠశాలలు చాలా దూరంగా ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం. పైగా, ఇప్పటికీ దేశంలో లక్షలకొద్దీ పాఠశాలలు ఒక్కో గురువుతోనే నడుస్తున్నాయి. కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుపై ఆసక్తి కోల్పోతున్నారు.ఈ రోజు విద్యనుండి దూరమవుతున్న ప్రతి చిన్నారి, రేపటి భారత అభివృద్ధి కలను దెబ్బతీస్తాడు. అవసరమైన నైపుణ్యాలు లేకుండా పెరిగే తరం దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తుంది. కాబట్టి తక్షణమే కొన్ని కీలక చర్యలు అవసరం. మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలి. పిల్లల కోసం ఉచిత, సురక్షిత రవాణా వసతులు కల్పించాలి. అమ్మాయిలు చేసే ఇంటిపనులను కూడా బాల కార్మికత్వంలో భాగంగా గుర్తించాలి. చిన్నారుల సంరక్షణ కేంద్రాలను ఏర్పరచి, పెద్ద పిల్లలు చదువుకు వెళ్లే అవకాశం కల్పించాలి. పేద కుటుంబాలకు పిల్లలను బడికి పంపితేనే ఆర్థిక సహాయం అందించే విధానాన్ని బలోపేతం చేయాలి.బాల కార్మిక సమస్యను అంతమొందించడం కేవలం ప్రభుత్వ కర్తవ్యమే కాదుబీ సమాజమంతటా కలసికట్టుగా స్వీకరించాల్సిన బాధ్యత. విద్యను జాతీయ ప్రాధాన్యంగా గుర్తించి, ప్రతీ పిల్లవాడిని తరగతి గదిలోకి తీసుకురావడమే నిజమైన అభివృద్ధి. లేని పక్షంలో, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కల ఒక కలగానే మిగిలిపోతుంది.

## గ్రూప్ 1 లో డి.ఎస్.పి.గా ఎంపిక అయిన
# మామిళ్ళ ఓంకార్ యాదవ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో వికారాబాద్ జిల్లా దారూర్ మండలంలోని నాగసముందర్ (పిన్నిముల ) గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ యశోద శంకరయ్య యాదవ్ కుమారుడు మామిళ్ళ ఓంకార్ యాదవ్ డి.ఎస్.పి.గా ఎంపిక అయ్యారు. శంకరయ్య యాదవ్ కు ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి, మొదటి కూతురు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా విదేశాలలో ఉన్నారు. రెండవ కూతురు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా హైదరాబాద్ లో పని చేస్తున్నారు. కుమారుడు ఓంకార్ యాదవ్ డి.ఎస్. పి.గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# జీఎస్టీ తగ్గిన నేపథ్యంలో వ్యాపారస్తులను కలిసిన ఎంపీ ఈటెల రాజేందర్...



**కూకట్ పల్లి,సెప్టెంబరు 27(వార్త ప్రభ):**ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు తగ్గించిన సందర్భంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా కూకట్ పల్లి 'వై' జంక్షన్ వద్ద ఉన్న పలు వ్యాపార సంస్థల మోటార్ వెహికల్స్ షోరూమ్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన డీలర్స్, కస్టమర్స్ తో మాట్లాడి జీఎస్టీ తగ్గుదల వల్ల కలిగే లాభాల గురించి అడిగి తెలుసుకుని తగిన వివరాలు వారికి క్లుప్తంగా తెలియజేశారు.ప్రధాని శనరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకు, వినియోగదారులకు సమానంగా లాభదాయకమవుతుంది అన్నారు. వాహనాల ధరలు తగ్గడం వల్ల సాధారణ కుటుంబాలు కూడా సులభంగా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఎంపీకి డీలర్స్ కస్టమర్స్ ను పరిచయం చేశారు.అనంతరం ఈటల రాజేందర్ కూకట్ పల్లీ బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**●ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి ప్రేరణతో కె.టి.ఆర్ కాలేజీ మొక్కలు నాటటం..**



**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** శనివారం వరల్డ్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ డే సందర్భంగా ఉమ్మడి క్రృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి ప్రేరణతో స్థానిక కె.టి.ఆర్ కాలేజీలో మొక్కలు నాటటం జరిగింది. ఉమ్మడి క్రృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు అత్తగారు స్వర్గీయ తమ్మారెడ్డి జయప్రద వితరణతో మరియు హైదరాబాద్ వాస్తవ్యులు ప్రసూన సౌజన్యంతో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎప్పటిలానే కె.టి.ఆర్ కాలేజీ సెక్రటరీ నిర్మల, ప్రిన్సిపాల్ సుష్మలు సహ కరించారు. మానవతా పెద్దలు అందరూ మొక్కల వలన ఉపయోగం గురించి ప్రసంగించి, కాలేజీ యాజమాన్యానికి ధన్యవాద ములు తెలి యచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్న మనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యవర్గసభ్యులు సామి రామమోహనరావు, పోతార్లంక వీర లక్ష్మయ్య, సభ్యులు యార్లగడ్డ సుధారాణి, సురేంద్ర, కాలేజీ సెక్రటరీ శ్రీమతి నిర్మల, కాలేజీ ప్రిన్సిపాల్ సుష్మ, కాలేజి విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే.. క్రీడా పోటీల నిర్వహణ

**-ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ యలవర్తి..**



**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం క్రీడా ప్రణాళికలో భాగంగా శనివారం ఎన్టీఆర్ స్టేడియం బాస్కెట్ బాల్ కోర్టు నందు నందమూరి తారక రామారావు మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మెన్ బాస్కెట్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంభించబడినవి. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంత ఆహ్లాదకర వాతావరణంలో ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో స్టేడియం కమిటీ కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతోనే ఈ విధంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామనీ తెలియజేశారు. ఈ పోటీలలో 15 జిల్లాల నుండి టీమ్‌లు పాల్గొనుండగా.. పోటీలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో.. 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్టేడియం కమిటీ జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య మాట్లాడుతూ ఈనెలలో ఇది రెండవ టోర్నమెంట్.. 21న జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. స్టేడియంలో 14 క్రీడలలో అనుభవజ్ఞులైన ఖోచ్‌లచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలు సాధించినారు. కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు సి.హెచ్.జగన్మోహనరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జి.వి. రాఘవేంద్రరావు, దొప్పలపూడి రవికుమార్, వల్లభనేని లక్ష్మీ కృష్ణ వర ప్రసాద్, అట్లూరి భవానీ ప్రసాద్, మున్నలూరి లక్ష్మణరావు, స్టేడియం మేనేజరు యమ్. సత్యనారాయణ, సిబ్బంది, కోచెస్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సైన్స్ మరియు కామర్స్ విద్యార్థులకు ముగిసిన వర్క్ షాప్



**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో గత 4 రోజులుగా మూడవ సం॥ చదువుతున్న సైన్స్ మరియు కామర్స్ విద్యార్థులకు నెట్‌వర్క్ టెక్ సంస్థ ప్రతినిధి ఎన్ వెంకటేష్ సైన్స్ విద్యార్థులకు డెవ్‌ఆప్ పైన మరియు కామెర్స్ విద్యార్థులకు ఏఐ ఇన్ ఫైనాన్స్ పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. వర్క్ షాప్ ముగిసిన అనంతరం సర్టిఫికెట్స్ ను అందజేసినారు. ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్ర బాబు మాట్లాడుతూ టెక్నికల్ వర్క్‌షాప్ (సాంకేతిక వర్క్‌షాప్) యొక్క ముఖ్య ఉపయోగాలు పరిజ్ఞానాన్ని పెంపొందించడం, నైపుణ్యాలను అభి వృద్ధి చేయడం, ప్రాక్టికల్ అనుభవం అందించడం, ఇన్నోవేషన్‌ను ప్రో త్సహించడం, నెట్‌వర్కింగ్ అవకాశాలు కల్పించడం, మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడం వంటివి ఈ వర్క్‌షాప్‌లు విద్యార్థులకు, ఉద్యోగులకు, మరియు సాంకేతిక రంగంలో పనిచేసేవారికీ చాలా ఉపయోగపడతాయి అని విద్యార్థులకు తెలియచేసినారు. ఈ కార్యక్రమము లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం పాల్గొన్నారు ఈ విషయం పై ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా॥. సుగుణ, అకాడమిక్ డైరెక్టర్ డా॥. బిఈవిఎల్ నాయుడు లు అభినందనలు తెలియచేసినారు.

# ఎమ్మెల్సీ నాగబాబును సత్కరించిన దొడ్ల వినయ్



**పెనుగంచిప్రోలు, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** విజయవాడ లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు ని మర్యాదపూర్వంగా కలిసి శాలువా తో పెనుగంచిప్రోలు జనసేన పార్టీ అధ్యక్షులు దుడ్ల వినయ్ సత్కరించారు.

# వైభవోపేతంగా కొనసాగుతున్న దసరా మహోత్సవాలు









**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక శ్రీ రాజ్యలక్ష్మి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగముగా శనివారం శ్రీ సంతానలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సకల జనులకు సంతాన ప్రాప్తి పొందు విధముగా శ్రీ అమ్మవారి కరుణాకటాక్షములు కలగజేయాలని కార్యనిర్వాహణాధికారి కె.వి. గోపాలరావు ఆకాంక్షించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మెన్ లింగం శివరామ ప్రసాద్ (చిట్టిబాబు) మాట్లాడుతూ శ్రీ సంతాన లక్ష్మి అమ్మ వారిని దర్శించి యవ్వన్మాంది భక్తులు సంతానము కలిగి పిల్లపాపలతో సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి శ్రీ వేదాంతం అప్పలచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు నిమ్మగడ్డ కృష్ణా రావు, చందు శ్రీనివాస్, పి. రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.. :** గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ కాత్యాయినీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల ఏడో రోజు ఆదివారం శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నాలు తెలియజేశారు.

**శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో.. :** స్థానిక గౌరీ శంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవంలో భాగంగా దేవస్థాన ప్రాంగణంలో శ్రీ మహా చండీ హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. హోమ పూజల్లో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు దంపతులు, గుడివాడ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ దంపతులు మరియు పలువురు దంపతుల జంటలు పాల్గొన్నారు. శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజలు చేశారు. హోమ పూజలను దేవస్థానం ఈవో కందులగోపాలరావు, చైర్మన్ నెరుసు బోసు మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

**శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో.. :** నీలామహల్ రోడ్డు లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ వైష్ణవి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ఏడవ రోజు ఆదివారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీషలు తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు.

**ఏడవ వార్డు మరియు పిన్నమనేని నగర్ లలో.. :** కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో ఉత్సవాల ఆరో రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వటెం హేమంత రవికుమార్ శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ వేడుకల్లో శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ సభ్యులు, కొత్తపేట యూత్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పిన్నమనేని నగర్ నక్కల కాలువ గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గాదేవి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

# ఘనంగా ఏఎన్నార్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..






**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ అక్కినేని నాగేశ్వర రావు కళాశాల చరిత్ర ఎంతో గొప్పదని, భారత దేశం యొక్క అభివృద్ధి నేటి యువత మీద ఆధారపడి వుందని మరియు అభివృదికోసం యువత సాంకేతికతను బాగా ఉపయోగించుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్లో వున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు ప్రసంగిస్తూ యువతలోని శక్తి యుక్తుల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ ప్రపంచములో అనేక అవకాశాలు ఉన్నాయని అవకాశాలు సాదించడం కోసం పోటీ ప్రపంచముతో పోటీ పడాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో విదార్థినీ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని తెలియజేసారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం. రవి సుందర్ గ్రాడ్యుయేట్స్ డే రిపోర్ట్ ను సమర్పించారు. కె. సుభాషిణి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అతిరథ మహారదులను వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించారు. డి. విమల కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంటు అఫ్ ఎం.ఎస్.సి . కెమిస్ట్రీ ముఖ్య అతిధి ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరరావు గార్ని సభకు పరిచయం చేశారు. ప్రతి కోర్సులలోను మొదటి స్థానం సాధించిన విదార్థిని, విద్యార్థులు ఎం.బి.ఎ. కోర్స్ నుంచి సి.చ్. చందన భార్గవి, ఎం.సి.ఎ. నుంచి వి.వనిత రాణి, ఎం.ఎస్.సి. కంప్యూటర్ సైన్సు నుంచి కె.లక్ష్మి దుర్గ, ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ నుంచి పి.నాగ వెంకట శ్యాం ప్రసాదుకు, బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి వి.నాగేంద్ర కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంటు అఫ్ ఎం.బి.ఎ. వందన సమర్పణ చేశారు. ఎన్.సి.సి. ఆఫీసర్ ఎం.డి. సలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరేడ్ అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమములో కళాశాల కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, మరియు కళాశాల పాలక వర్గ సభ్యులు కొల్లి శ్రీనివాస్, కొల్లి రమణ బాబు మరియు ఎం.సి.ఎ. విభాగాధిపతి సి.హెచ్.మల్లిక, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి.కంప్యూటర్ సైన్సు, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణా రావు







**మోపిదేవి/అవనిగడ్డ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి వి గోపాలకృష్ణరావు దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి దేవస్థానానికి వచ్చిన గోపాలకృష్ణరావు దంపతులకు ఆలయ సూపర్నెంటెంట్ బొప్పన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ అర్చకత్వంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా గోపాలకృష్ణరావు ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపాలకృష్ణారావు దంపతులను బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కేత అరుణ, ప్రోటోకాల్ జడ్జి వాల్గామార్క స్వర్ణలత, తహసిల్దార్ హరిహరనాథ్, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, ఆర్ఐ కె విశ్వనాథ్, వీఆర్వో బొడ్డు శ్రీనివాసరావు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెదపారుపూడి మండలాఫీసును విజిట్ చేసిన 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం..



**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారీ ఉత్తర్వుల మేరకు ది గుడివాడ చైర్మన్ మండల సేవాధికార కమిటీ మరియు పదకొండవ అదనపు జిల్లా జడ్జి గారు జి. సుబ్రహ్మణ్యం గారు శనివారం పెదపారుపూడి యమ్.ఆర్.వో. మండల ఆఫీసును సందర్శించడం జరిగింది. సమాజంలోని బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా మరియు సమర్థవంతమైన న్యాయ సహాయం అందించేందుకు ఉద్దేశించిబడిన ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సంస్థ వారు ప్రవేశపెట్టిన జాగృతి అనే పథకం ద్వారా పేదలకు అందుతున్న ఉచిత సహాయాలు, అలాగే వారికందే న్యాయ సహాయం గురించి ఆరా తీయడం జరిగింది. అలాగే రెవిన్యూ ఆఫీసులో పేద వారికి అందవలసిన సదుపాయాల గురించి మరియు సౌకర్యాల గురించి సంబంధిత తహసీల్దారు ను అడగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి సబ్ ఇన్స్‌పెక్టర్ మరియు తహసీల్దారు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదిత్యలో మెగా డిఎస్ సి-2025 ఉపాధ్యాయ విజయోత్సవ సభ

**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఆదిత్య పోటీ పరీక్షల శిక్షణా సంస్థ ద్వారా శిక్షణ పొంది, మెగా డి.ఎస్.సి.-2025 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, 190 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని, సెప్టెంబర్ 28 తేదీ ఉదయం 9 గంటలకు ఆదిత్య అకాడమి, శ్రీనగర్, కాకినాడలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.జె.డి. నాగమణి సమక్షంలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులువారి కుటుంబసభ్యులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు.

# పాత్రికేయుని కుటుంబానికి అండగా ఉంటాం : యార్లగడ్డ

**గన్నవరం,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రజాశక్తి విలేఖరి శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం గన్నవరం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరావు మృతిచెందగా ఆయన మృతి విషయం తెలుసుకున్న యార్లగడ్డ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 25 సంవత్స రాలకు పైగా ప్రజాశక్తి దినపత్రికలో పనిచేస్తూ ప్రజలందరి మన్ననలు చూరగొన్న శ్రీనివాసరావు మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన యార్లగడ్డ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆకట్టుకున్న మెహెర్ నృత్య నికేతన్ విద్యార్థినీల కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**ఘంటసాల/అవనిగడ్డ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఘంటసాల సత్రవు సెంటర్లోని శ్రీ రామాలయం వద్ద నిర్వహిస్తున్న దసరా నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చల్లపల్లికి చెందిన మెహెర్ నృత్య నికేతన్ గురువు దాలిపర్తి మెహెర్ దుర్గా నరసింహారావు ఆధ్వర్యంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా పోతన వెంకటేశ్వర రావు వ్యవహరించగా అఖిలాండేశ్వరి - చాముండేశ్వరి, మహేశ్వరీ మహాకాళి, భామా కలాపం, తదితర అంశాలపై విద్యార్థినీలుచేసిన కూచిపూడి నృత్యాలు ఆహుతులను అలరించాయి. అమ్మ వారికి అర్చకులు ఆర్వీఎస్ సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందించారు.నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షురాలు ఆదిరాల దుర్గా భవాని, పోతార్లంక శ్రీనివాసరావు, పోతార్లంక వెంకటేశ్వరరావు, ఆదిరాల రాముడు, సత్యనారాయణ, ప్రసాద్. భవాని, భక్తులు పాల్గొన్నారు.

# ఆటోమోటివ్ ట్రేడ్‌పై విద్యార్థులకు ఇంటర్న్‌షిప్...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మండలంలోని కౌతవరం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు గుడ్లవల్లేరు శ్రీ లక్ష్మీ మోటార్స్‌లో ఆ సంస్థ అధినేత సిహెచ్.ఉపేంద్ర ఆటోమోటివ్ ట్రేడ్‌పై ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా టెన్త్ విద్యార్థులకు శనివారం ప్రాక్టికల్ శిక్షణను ఇచ్చారు. సమగ్ర శిక్షా కార్యక్రమం కింద తమ 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆటోమోటివ్ ట్రేడ్‌పై హెచ్‌ఎమ్ ఆదేశాలతో 10రోజుల ఇంటర్న్‌షిప్ నిర్వహించబడుతోందని జీసీడీఓ ఒకేషనల్ ట్రైనర్ నిమ్మకూరి శ్రీనివాసరరావు తెలిపారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు ఆటోమొబైల్ రంగానికి చెందిన ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకుంటున్నారని చెప్పారు.

# నేటి నుంచి జాతీయ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్

- 30 రాష్ట్రాలు నుండి సుమారు వెయ్యి మంది క్రీడా ప్రతినిధులు రాక
- రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ వెల్లడి



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 6వ జాతీయ జూనియర్ (14 నుంచి 18 సంవత్సరాల్లోపు), సీనియర్-సి (45 నుంచి 55 సంవత్సరాల్లోపు) యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ నిర్వహిస్తామని రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. స్థానిక పీబీ సిద్ధార్థ కళాశాల ఇండోర్ స్టేడియంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యోగాసన భారత్ ఆధ్వర్యంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం సౌజన్యంతో జరుగుతున్న ఈ పోటీల్లో దేశంలోని పలు ప్రాంతాల నుంచి 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 618 మంది క్రీడాకారులు, వంద మంది కోచ్‌లు, మేనేజర్లు పాల్గొంటారన్నారు. వీరితో పాటు పోటీల నిర్వహణలో భాగంగా వంద మంది అఫిషియల్స్, మరో వంద మంది వాలంటీర్లు వారి వారి విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే బాలికలు, మహిళలకు గురునానక్ కాలనీలోని శ్రీచైతన్య కళాశాలలో, బాలురు, పురుషులకు ఈడుపుగల్లులోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఉచిత వసతి సదుపాయం కల్పించామన్నారు. పోటీల నిర్వహణ వేదిక వద్ద ప్రతి ఒక్కరికీ ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. పోటీల సంచాలకుడు అభిజిత్ బోస్ మాట్లాడుతూ, జూనియర్స్ బాలబాలికల విభాగంలో ట్రెడిషనల్ వ్యక్తిగత, గ్రూపు, ట్రెడిషనల్ స్పెసిఫికేషన్, ఆర్టిస్టిక్, సోలో, ఆర్టిస్టిక్ పెయిర్, బృందం, రిథమిక్ పెయిర్ ఈవెంట్లతో పాటు సీనియర్-సి'లో ట్రెడిషనల్ వ్యక్తిగత, స్పెసిఫికేషన్ కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల నుంచి అంతర్జాతీయ యోగాసన పోటీల్లో పాల్గొనే భారత జట్టును ఎంపిక చేస్తామన్నారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ.రాధిక, యోగాసన భారత్ స్పోర్ట్స్ కన్సల్టెంట్ శ్రేయస్ మార్కండేయ, రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.రాజశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు కె.రామకృష్ణ, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు డి.దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు కొంగర సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగు, మలయాళీ స్నేహ వేదిక 2025

- పాల్గొన్న కేరళ రాష్ట్ర ఎమ్మెల్యే చాందీ ఊమెన్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్







**హైదరాబాద్,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ప్రముఖ సేవతత్పరులు ఎస్. మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కారుణ్య స్పర్శ మలయాళీ, కేరళ, తెలుగు స్నేహవేదిక కు ముఖ్యఅతిథిగా ఓమాన్ చండీ ఫౌండేషన్ చైర్మన్ కేరళ రాష్ట్ర ఎమ్మెల్యే చాండీ పాల్గొని భారతదేశ రాష్ట్రాల స్నేహం గురించి ప్రసంగించడం గొప్ప విశేషం.సేవా తత్పరులు ఎస్ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కారుణ్య స్పర్శ మలయాళీ కేరళ తెలుగు స్నేహ వేదిక బోయినపల్లి ఎంఎంఆర్ గార్డెన్ లో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పేదలకు కళ్ళ ఆపరేషన్ చేయించి, అద్దాల పంపిణీ కార్యక్రమ ఘనంగా గొప్పగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సమాజం ముఖ్యనా యకులు ముద్దం నరసింహ యాదవ్, సర్పంచ్ సంఘల అధ్యక్షులు భూమన్న యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు పెద్దలు, కేరళ నాయకులు ఎంతో మంది పాల్గొని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు విశేష రీతిలో ప్రదర్శించడం జరిగింది. బాలికల నృత్య ప్రదర్శన లంబాడీల డాన్సులు, కోలాటాలు లతో పాటు ఆకర్షణగా నిలిచిన "బొంబాయి కి రాను" అనే పాటతో స్టేజి మొత్తం దద్దరిల్లింది. డోలు వాయింపు మరియు అనేక కార్యక్రమాలు కేరళ తో పాటు తెలుగు వాళ్ళు కూడా పాల్గొని పాటలు ఆటపాటలతో డ్యాన్సతో మలయాళ భాష తెలుగు భాషలో కూడా మిత్రులమాధుర్యం కలిగిన అనేక ప్రోగ్రాములు చేయడం జరిగింది. అంతకుముందు కిమ్స్ ఆసుపత్రిలో కళ్ళు ఆపరేషన్ చేయించారు. ఒమన్ చాండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళు ఆపరేషన్ చేయించడమే గాకుండా ఈ కార్యక్రమంలో కళ్లద్దాలు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాదులో ఉన్న కేరళ ప్రజలు తెలుగు ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది. యాంకరింగ్ లో మల యాళీ భాషలో కేరళ అమ్మాయి, తెలుగు భాషలో తెలుగు అమ్మాయి కార్యక్రమాలు నిర్వహించారు. సభకు హాజరైన అందరికీ ఆకట్టుకున్న కట్టుబొట్టు కేరళ సంస్కృతి, తెలంగాణ సాంస్కృతి గొప్పగా ఉందని పొగిడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది కేరళ తెలుగు రాష్ట్రాల మిత్రమండలి కార్యక్రమం లో నేను మహారాష్ట్రకు చెందిన వ్యక్తినీ, అదేవిధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలూ స్నేహ పూర్వక వాతావరణం లోనే జీవించాలన్నారు. బహుభాషలు, బహుళ సంస్కృతి, భిన్నమైన వ్యక్తులుగా మనం బ్రతికిన దేశం ఒక్కటే అని ప్రసంగించడం జరిగింది. కళ్ళ అద్దాలు వితరణ తర్వాత, భోజనాలు కేరళ వంటకాలు తెలుగు రాష్ట్రాల అను గుణంగా భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది అందరికీ నచ్చినట్లు సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని విధాల కార్యక్రమం విజ యవంతం కావడం విశేషంగా అందరు భావిస్తున్నారు. ఆత్మీయ నేత మహేంద్రన్న ప్రసంగంలో సహాయపడ్డ వారికి కేరళ నాయకులకు ముఖ్యంగా ఒమన్ చాండీ సుపుత్రుడైన చాండీ ఎమ్మెల్యే పాల్గొనడం సంతోషమని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా వందనాలు తెలియజేశారు.ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ మహేందర్ యాదవ్ నిరుపేదలకు ఆసుపత్రి సమస్య ఎలాంటిది ఉన్నా వారికి అండగా నిలుస్తూ ప్రభుత్వ ప్రైవేట్ రంగా ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం చేస్తున్నారన్నారు. ఎంతోమంది రైతన్నలకు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహేందర్ యాదవ్ కి భేరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేరళ రాష్ట్రంలో విశిష్ట సేవలు అందించిన ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఊమెన్ చాండీ కి సమావేశం ఘన నివాళులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మారడపల్లి కిట్టు యాదవ్ నీ బేరి రామచందర్ యాదవ్, మహేంద్ర లు సన్మానించగా మేదరి సంఘం అధ్యక్షుడు కొంటు ముకుందం అనేక మంది వివిధ రంగాల ప్రముఖులు, పెద్దలు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సలహాదారు కృష్ణమోహన్, యువత అధ్యక్షులు కుమార్ యాదవ్, వనపర్తి జిల్లా గొర్ల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, బోయిన్ పల్లి కృష్ణ యాదవ్ పాల్గొని కార్యక్రమం సంపూర్ణ విజయవంతం చేశారు.

# హస్త కళాకారుల వర్క్ షాప్ ను ప్రారంభించిన సి.ఆర్. మీడియా అకాడెమి చైర్మన్ ఆలపాటి





**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** దేశ సంస్కృతి లో భాగమైన 'హస్త కళలు' కనుమరుగవ్వకుండా కాపాడుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక "బెరంపార్కు" లో శనివారం జరిగిన హస్త కళాకారుల ఒకరోజు వర్క్ షాప్ ను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. "అపిటికో", రాష్ట్ర హస్త కళాకారుల సంస్థ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో మాట్లాడారు. భిన్న మతాలు, జాతులు, తెగలు, సంస్కృతుల మధ్య దేశంలో కొన సాగుతోన్న 'ఏకత్వాన్ని'. హస్తకళారూపాలు, నాట్య, సంగీత, సాహిత్యాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ముందు తరాలనుంచి మీకందిన హస్త కళల వారసత్వాన్ని తరువాతి తరాలు అందిపుచ్చుకునేలా నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హస్త కళాకారు లకు ఆయన సూచించారు. పిల్లల భవిత ఉజ్వలంగా ఉండాలని కోరుకోవడం సహజమే అయినప్పటికి, మన కళల వారసత్వాన్నివారు అందిపుచ్చుకుని, ఆర్థికంగా స్థిరపడేలా వృత్తి నైపుణ్యాలను, వ్యాపార ధోరణులను నేర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత అధునాతన వాణిజ్య పోకడలతో తమ ఉత్పత్తులను వినియోగదారులు కొనుగోలు చేసే లా అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని కోరారు. మన హస్త కళాకృతులు "అమెజాన్" వంటి సంస్థల సహకారంతో దేశ, విదేశాల్లో ప్రఖ్యాతమవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు తగిన శిక్షణ, మార్గదర్శకత్వం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లాభపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో. ఎం. ఆదినారాయణ నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ సదుపాయాలపై హస్త కళాకారులకు పలు సూచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ సీనియర్ కన్సల్టెంట్ పి. సుధీర్ కుమార్, సి.ఆర్. మీడియా అకాడెమి మేనేజర్ ఎం. భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డయ్య అభిమానులు ఆవేదన

- ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు
- గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య )



**విస్సన్నపేట,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్య 120 ఎకరాల మెట్ట మాగాణి భూములలో 100 ఎకరాలు తెలుగు దేశం పార్టీ నాయకుడుగా దానధర్మాలు చేయగ 20 ఎకరాలు మాత్రమే ప్రజెంట్ మిగిలి ఉన్నది. విద్యా వైద్య రంగాలతో పాటు చర్చ్ లు నిర్మాణాలకు ఆర్థిక చేయూత ఇచ్చిన ఆయన నరసాపురం అంటే బుడ్డయ్య టిడిపి కంచుకోటగా నిర్మించుకున్నారు. దాతల సహాయం కొంత తాను కొంత భరించి మూడు కోట్ల రూపాయల నిధులతో నైనానందకరంగా నభూతో నా భవిష్యతి అన్న చందంగా దేశంలో మూడవ సూర్య దేవాలయం గా విరాజిల్లే విధంగా శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం, అష్ట లక్ష్ములు, దశావతారాలు వినాయక అయ్యప్ప ఆంజనేయస్వామి విగ్రహాలను గుడి అంతర్భాగంలో ఏర్పాటు చేశారు. ఆలయానికి వాయువ్య దిక్కున శివలింగం తూర్పు ఈశాన్య దిక్కున నవగ్రహాలు ప్రతిష్ట ఏకశిలా ధ్వజస్తంభం దేవాలయ పై భాగంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ ఆలయం, సకల దేవతలు కొలువై ఉన్న యాత్ర స్థలంగా నిర్మించడం జరిగింది. కలియుగ వైకుంఠధామంగా విష్ణుమూర్తి లక్ష్మీ సమేతంగా శేష పాన్పు పై నాభిపై బ్రహ్మ సమేతంగా కొలువై ఉన్న శిల్పాలను చూసేవారికి భక్తితత్పర్తలతో పూజించడం జరుగుతోంది. మానవాళికి ఎంతో మేలు చేసిన ఇంకా చేస్తున్న గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావుకు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ డైరెక్టర్ ఇస్తారని ప్రచారం జరిగి శుక్రవారం రాత్రి విడుదలైన జాబితా లో పేరు లేకపోవడంతో ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొండలమ్మ సన్నిధిలో సాంస్కృతిక సందడి...





**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో సాంస్కృతిక సందడి ఏర్పడింది. మచిలీపట్నం విజయసాయి సంగీత నిలయం వారిచే భక్తి రంజని పాటలు, గుడివాడ నటరాజ నాట్య కళాశాల వారి కూచిపూడి నత్య ప్రదర్శనలు, శ్రీ కొండలమ్మ నాట్య మండలి వారిచే శ్రీ సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన ఆహుతుల్ని అలరించాయి. అనంతరం కళాకారుల్ని దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, దేవస్థాన సభ్యులు సన్మానించారు.

# మండలి 28వ వర్ధంతి ..
# ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ



**కోడూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** దివంగత నేత మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు 28 వ వర్ధంతి సందర్భంగా కోడూరు మండల జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఉచితంగా పశువుల మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన విభాగం అధ్యక్షుడు గా దూడల ఫణి



**అమలాపురం,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** అమలాపురం నియోజకవర్గ యువత అధ్యక్షులుగా అమలాపురం పట్టణానికి చెందిన యువజన నాయకుడు దూడల మణీంద్ర(ఫణి) నియమితులైనారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీలో భాగంగా పలువురిని పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ప్రకటన విడుదల చేసింది.యువజన విభాగం అధ్యక్షులుగా దూడల ఫణీంద్ర(ఫణి) నియామకంపై మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, డా"శ్రీకాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మాగంటి నాని



**విస్సన్నపేట, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టిడిపి మైనార్టీ సీనియర్ కార్యకర్త పఠాన్ పుల్లు భార్య పఠాన్ బీబీ అనారోగ్యంగా ఉండడంతో విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు మాగంటి సత్యనారాయణ చౌదరి (నాని )అండగా నిలిచారు. యుద్ధ ప్రాతిపదికన 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# లలితా త్రిపుర సుందరీదేవి గా భక్తులకు దర్శనం



**కోడూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** దసరా ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం కోడూరులోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద, గంగానమ్మ ఆలయం వద్ద లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని లలితా సహస్రనామ పారాయణ చేశారు. లలితా త్రిపురసుందరీ శక్తి స్వరూపాలలో ముఖ్యమైన దేవతని ఆమెఆదిపరాశక్తి స్వరూపమని అర్చకులు వివరించారు.

# ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగబాబు



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయాము ప్రజా సమస్యలు పరిష్కరించే సాధనాలుగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. శనివారం సాయంత్రం విద్యాధరపురం ఆర్ టీ సీ వర్క్ షాప్ రోడ్ లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుతో కలసి కొణిదల నాగబాబు ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ సహయ సహకారాలతో నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం వచ్చే సరికి జిల్లాలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కూటమి పార్టీలతో పొత్తు ధర్మం పాటిస్తూనే జనసేన పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుతో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకొని వెళ్లాలన్నారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో క్రమశిక్షణ కలిగిన జన సైనికులు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్నారని తెలిపారు. కూటమి అధికారంలో ఉన్న సందర్భంగా టీడీపీ, బీజేపీ లతో ఉంటూనే కూటమి ఐక్యంగా ఉండాలి అనేది జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలతో పాటు జనసేన పార్టీ నాయకుల ఇబ్బందులకు కూడా ఇకనుండి ఈ కార్యాలయం ద్వారా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనాలు ప్రతి ఒక్క జన సైనికులు ముందుకు తీసుకువెళ్ళాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ పంచకర్ల సందీప్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇంఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస రావు , ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు, కృష్ణా జిల్లా డీసీసీ చైర్మన్ బండి రామక్రిష్ణ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ, నగర కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిళ్ల రాజేష్, పెదబాబు, నందిగామ జనసేన ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి, ఉమ్మడి కృష్ణాజిల్లా వీర మహిళలు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష తదితరులు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యాన మాణిమేశ్వరం లో పోషణ మాసోత్సవం



**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని మాణిమేశ్వరం గ్రామంలో పోషణ మాసోత్సవాలు కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) బంటుమిల్లి ప్రాజెక్ట్ సి డి పి ఓ సముద్రవేణి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పసిపిల్లలకు పోషకాహారాన్ని అందించే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మణిమేశ్వరం గ్రామంలో లో శనివారం నాడు ఎనిమిదివ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) బంటుమిల్లి ప్రాజెక్ట్ పరిధిలోఈ కార్యక్రమాలు 11 వరోజు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషణ తో పలు విషయాల మీద గ్రామస్థులకు వివరించి చెప్పారు.ముఖ్యంగా గర్భిణులు బాలింతలు విషయంలో ఆహారపు అలవాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పారు. సూపర్ వైజర్ శ్రావణి కుమారి తో పాటు ఉపసర్పంచ్ డి శ్రీనివాసరావు ఎం ఎస్ కె ఆర్ లక్ష్మీ భార్గవ ఎ ఎన్ ఎం జె సుభాషిణి ఎం ఎల్ హెచ్ వి బి పూజ వైద్య ఆరోగ్య సిబ్బంది పలు విషయాల పై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గర్భిణీలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను శివాలయంలో సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు..
# కృత్తివెన్ను గరిసిపూడి లో లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు





**కృత్తివెన్ను,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను స్థానిక గుడి దెబ్బలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామివారి సన్నిధిలో కొలివైవున్న శ్రీ పార్వతి అమ్మవారు శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా 29వ తేదీ సోమవారం శ్రీ సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు సాయంత్రం చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేయబడునని, అక్టోబర్ 2వతేదీ విజయదశమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని, ఆరోజు ఉదయం 11 గంటల నుండి ఆలయ చైర్మన్ శ్రీ చేకూరి వెంకట్రావు మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ సాయంత్రం 7గంటలకు శమీ పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, భక్తులు అత్యధికంగా పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ఒక ప్రకటనలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు కోరారు. అలాగే గర్సిపూడి గ్రామం లో లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం ఇచ్చరు ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188